ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 12.03.2024 సమయం: 13-10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 85 వేల కోట్ల రూపాయిల విలువైన ప్రాజెక్టులను అహ్మదాబాద్ నుంచి ఈరోజు వర్చువల్ గా ప్రారంబించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

2. ఆర్టీసీని ప్రైవేటీకరించబోమనీ , సంస్థ ఆస్తులు అమ్మబోమనీ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

3. బిజెపి సీనియర్ నాయకుడు , కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రోజు హైదరాబాద్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

4. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్దికంగా చేయుతనిచ్చేందుకు ప్రవేశ పెట్టిన తెలంగాణ మహిళా శక్తి ప్రత్యేక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభించనున్నారు.

LEAD MODI VANDE BHARAT RLY

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 85 వేల కోట్ల రూపాయిల విలువైన ప్రాజెక్టులను అహ్మదాబాద్ నుంచి ఈరోజు దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ ప్రాజెక్టుల వల్ల దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. రైల్వేల ప్రగతి వేగాన్ని తగ్గనివ్వబోమని ప్రధాని స్పష్టం చేశారు. రైల్వేలను నిరంతరం ఆధునీకరించటానికి, విస్తరించటానికి, నూరు శాతం విద్యుదీకరణకు

కట్టుబడి ఉన్నట్లు ప్రధాన మంత్రి చెప్పారు. రైల్వేల ఆధునీకరణ వల్ల మేడ్ ఇన్ ఇండియాకు సానుకూల వతావరణం ఏర్పాడుతోందని వివరించారు. ప్రజల అభీష్టం మేరకు వందే భారత్ రూట్లను విస్తరిస్తున్నట్లు మోదీ చెప్పారు. అత్యంత వేగంగా రైల్వేలలో సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయని , రైల్వేల రూపు రేఖలు మారిపోతున్నాయని పేర్కొన్నారు.

-------- MSL

ADD RLY VANDE BHARAT KISHAN REDDY

తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్ వర్క్ , మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా పలు రైల్వే అభివృద్ధి పనులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చ్యుల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ , గత పదేళ్ళలో రాష్ట్రానికి రైల్వే బడ్జెట్ 20 రెట్లు పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు, ప్రయాణీకుల ఆధునిక సదుపాయాలాల కల్పనకూ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు.

(Sound byte- Kishan)

త్వరలో జంట నగరాల సమీపంలో నిర్మాణం అవుతున్న చర్లపల్లి రైల్వే టర్మినల్ ను కూడా ప్రారంభించుకోనున్నట్లు కిషన్ రెడ్డి చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ AK జైన్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ -విశాఖపట్నం రెండో వందే భారత్ రైలును ప్రాధానమంత్రి నరేంద్రమోదీ అహ్మదాబాద్ నుంచి వర్చ్యుల్ గా జెండా ఊపి ప్రారంభించారు. అలాగే రాష్ట్రంలోని 50 పైగా 'ఒక స్టేషన్- ఒక ఉత్పత్తి ' స్టాళ్ళను ప్రధాన మంత్రి ప్రారంభించారు. కాగా కాజీపేట్-

బలార్షాహ్, కాజీపేట్ - విజయవాడ సెక్షన్ ల ట్రిప్లింగ్ ప్రాజెక్టులనూ ఈ సందర్భంగా జాతికి అంకితం చేశారు. కాగా రాష్ట్రంలో రామగుండం , సుల్తానాబాద్, తిప్పర్తి లలో ఏర్పాటు చేసిన PM గతి శక్తి రైల్వే టర్మినళ్ళను , నాలుగు చోట్ల సరకు రవాణా షెడ్లను కూడా జాతికి అంకితంచేశారు. రాష్ట్రంలో మొదటిసారిగా , సికింద్రాబాద్ స్టేషన్లో జన ఔషధీ కేంద్రాన్ని ప్రారంభించారు.

------ MSL

ADD MODI KRMNR RLY

కరీంనగర్ రైల్వే స్టేషన్ లొ ఏర్పాటు చేసిన వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అనంతరం స్థానిక బీజేపీ నాయకులు.... రైల్వే అధికారులు వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ కు సంబందించిన శిలా ఫలకాన్ని కరీంనగర్ రైల్వే స్టేషన్లో ఆవిష్కరించారు.

PTC KRMNR

BHATTI TSRTC ELECTRIC BUSES

రాష్ట్రంలో సింగరేణిని, ఆర్టీసీని కాపాడుకోవడం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. లక్షల మందికి రవాణా కల్పిస్తున్న ఆర్టీసీ రాష్ట్రానికే తలమానికమన్నారు. హైదరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్టీసీ నూతన ఎలక్ట్రిక్ బస్సులను ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు బాండ్స్ ను ఆయన అందజేశారు. గతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా RTC కొత్త ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోనే కొత్త బస్సులతో కొత్త కళ సంతరించుకుం దని చెప్పారు. ఆర్టీసీ సంస్థను ప్రైవేటీకరించబోమనీ , సంస్థ

ఆస్తులు అమ్మకోమనీ చెప్పిన ఉపముఖ్యమంత్రి RTC ని లాభాల్లోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు.

--------MSL

KISHAN REDDY LAZOR SHOW

హైదరాబాద్ హుస్సేన్ సాగర్ వద్ద అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన వాటర్ స్క్రీన్ , మ్యూజికల్ ఫౌంటెయిన్.... లేజర్ ఆధారిత సౌండ్ , లైట్ షోను కేంద్ర పర్యాటక , సాంస్కృతికశాఖ మంత్రి కిషన్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభిస్తారు. చెరువు అలలపై లేజర్ ఆధారిత సౌండ్ అండ్ లైట్ షో ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే ఇది తొలిసారి. ఈ లేజర్ షో లో కోహినూర్ వజ్రం కథ కూడా ఉంది. కోహినూర్ కథతో పాటుగా.. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు , దేశ స్వాతంత్ర్య సంగ్రామం వంటి ఘట్టాలను కూడా అందమైన లైటింగ్ ప్రొజెక్షన్ ద్వారా పర్యాటకులను ఆకట్టుకునేలా వివరిస్తారు.

MSL

AMITHSHA HYD TOUR

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ హైదరాబాద్ లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. మరి కొద్ది సేపట్లో ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలు దేరి ఆయన సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్‌లో భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా వారియర్స్ మీటింగ్‌లో పాల్గొని వారికి దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప సమ్మేళనంలో పాల్గొంటారు. ఈ సమ్మేళనంలో బీజేపీ పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులు, ఆ పై మండల , జిల్లా కమిటీల అధ్యక్షులు , నాయకులు పార్టీ కార్యకర్తలకు ఆయన మార్గ నిర్దేశం చేస్తారు. సాయంత్రం పార్టీకి చెందిన ముఖ్య నాయకులతో సమావేశమై ఎన్నికల ప్రచారం నాయకుల మధ్య మరింత మెరుగైన సమన్వయం

వంటి అంశాలపై దిశానిర్ధేశం చేయనున్నారు. అనంతరం బేగం పేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

DESK
PONNAM ON SINGARENI

సింగరేణి పరిధిలో అదిలాబాద్ కరీంనగర్ , వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల వారు స్థానికులని... ఉద్యోగ నియామకాల పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు అందరికీ అవకాశం కల్పిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సింగరేణి ఉద్యోగాలకు స్థానికులుగా పరిగణించడం లేదనే అంశంపై సంబంధిత మండలాల యువకులు నిన్న మంత్రి పొన్నంను కలిసి ఫిర్యాదుచేశారు.

DESK
T S MAHILA SAKTHI

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్దికంగా చేయుతనిచ్చేందుకు ప్రవేశ పెట్టిన తెలంగాణ మహిళా శక్తి ప్రత్యేక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల దాకా వడ్డీలేని రుణాన్ని ప్రభుత్వం అంద చేస్తుంది. స్వయం సహాయక గ్రూపు మహిళలకు 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కూడా ఈ పథకంలో కల్పించనున్నారు. ఈ మేరకు గ్రూపు మహిళల్లో ఎవరైనా మరణిస్తే గ్రూప్ నుంచి వారు తీసుకున్న రుణం మాఫీ అవుతుంది. రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలలలోని 63 లక్షల మందికి పైగా మహిళలకు బీమా సౌకర్యం వర్తించనుంది.

DESK
JGL NDRF AVAGAHANA KARYAKRAMAM

ప్రకృతి వైపరీత్యాలను , అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడం పై NDRF దళం అధికారులు ఈ రోజు నుంచి జగిత్యాల జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. ఈ నెల 18 వరకు NDRF దళం జిల్లాలో

పర్యటించి , విపత్తులు సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు , తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.

PTC JGL

10TH EXAMS CELL PHONES

ఈ నెల 18 వ తేదీ న పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ సమయంలో పరీక్షా కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా అధికారులు ప్రకటించారు. పరీక్ష సిబ్బంది , స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలు తనిఖీలకు వచ్చే అధికారులు , కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసు కెళ్లడానికి అనుమతించరు.

DESK

JNGM COLLECTOR

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సాధికారత దిశగా అడుగేయ్యాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. నిన్న సాయంత్రం కలెక్టరేట్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు పొదుపుతో సాధించిన బ్యాంక్ రుణాలను గృహ అవసరాలకు కాకుండా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు వివిధ వ్యాపార రంగాలలో పెట్టుబడులు పెట్టి లాభాలు ఆర్జించాలని కోరారు.

PTC JNGM

NRML COLLECTOR HOUSE TAX

ఇంటిపన్ను వసూలును వందశాతం పూర్తి చేయాలనీ నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మున్సిపల్ శాఖపై

అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్  సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో వందశాతం ఇంటి పన్ను వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

PTC ADB